ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 8-1-2026 | పేజీలు: 16



# మహిళల భద్రతకు, రక్షణకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

తాంసి పోలీస్ స్టేషన్ లో మహి ళా సిబ్బంది విశ్రాంతికి నూతన గది ప్రారంభం

తాంసి పోలీస్ స్టేషన్ పరిశీలన

రిబ్బన్ కట్ నూతన గదిని ప్రా రంభించిన మహిళా కానిస్టేబు ల్, హెూంగార్డు

రికార్డుల నవీకరణ ఎప్పటిక ప్పుడు జరగాలని సూచన



12లో

# ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్

ఓటరు జాబితా పై అభ్యంతరాల ఫిర్యాదులను పరిష్కరించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

10లో



# పరిశుద్ధ కార్మికులకు వేతనాల చెక్కుల పంపిణీ

సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి

**ఖానాపూర్ (పెంబి )జనవరి 7 (ప్రజా జ్యోతి ):** ఎంబి గిరిజన మండల కేంద్రంలోని పెంబి గ్రామపంచాయతీ కి చెందిన పారిశుద్ధ కార్మికులకు వేతనాలకు సంబంధించిన చెక్కులను సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి అందజేశారు గ్రామపంచాయతీలో జరిగిన ఈ కార్యక్రమంలో  గోధురి రజిత భూమేష్ తో పాటు వార్డు గోధురి రజిత భూమేష్ తో పాటు వార్డుసభ్యులు సిబ్బంది పలు వురు పాల్గొన్నారు





# కిల్లింగ్ మాంజాకు చెక్ పడేనా..?

- రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్న వాహనదారులు.
- సంక్రాంతి సమయంలో చోటు చేసుకుంటున్న ఘటనలే దానికి నిదర్శనం...
- నిషేధం ఉన్నా గుట్టుగా విక్రయాలు.
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలంటున్న జనాలు.
- చైనీస్ మాంజా క్రయవిక్రయాలపై కఠిన చట్టాలు అమలు చేయాలని  ప్రభుత్వాన్ని కోరుతున్నా ప్రజలు.

12లో

సంక్రాంతి వస్తోందొ సరదాలు తెస్తోంది అనుకునే లోపేమళ్లీ చైనా మాంజా డేంజర్ బెల్స్ మోగిస్తోంది.గాలిపటం మాంజా మిగులుస్తున్న విషాదాలు అన్నీఇన్నీ కావు..మనుషుల ప్రాణాలను సైతం మాంజా దారం బలి తీసుకుంటోంది.దీనికీ ప్రత్యేక్ష సాక్షం గత సంవత్సరం చైనా మంజా వల్ల వేర్వేరు ఘటనల్లో  గాయపడ్డ చిన్నారులు,పెద్దవాళ్ల వాళ్లే.చైనా మాంజా.. పదునుగా ఉండటమే  ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలుస్తుంది.ఇంత డేంజర్ అయినా మార్కెట్‌లో చైనా మాంజా విక్రయానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు.పోలీసులు సోదాలు చేసి కేసులు నమోదు చేస్తున్నా ఫలితం లేకుండాపోతోంది. ఈ దుస్థితి నెలకొనడానికి కారణం అధికారుల నిర్లక్ష్యం,వ్యాపారుల అత్యాశ,పతంగులు ఎగురవేసే వారి బాధ్యతారాహిత్యం అని చెప్పాలి.మనుషుల, పక్షుల పాలిట యమపాశంగా మారిన   మారిన చైనా మాంజాను అమ్మకుండా వికారాబాద్ జిల్లాలో పోలీస్, అటవీ, మొదలైన శాఖల అధికారులు అడ్డుకట్ట వేస్తారా.? లేదా ఏమైనా అమ్ముకొని అనుకోని గాలికి వదిలేస్తారా అనేది ఈ సంక్రాంతి పండుగ సమయంలో వేచి చూడాలి

## జనాభా ప్రతిపాదికన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి.. చట్టబద్ధత కల్పించాలి

- సమగ్ర కుల గణన నివేదికను వెంటనే బహిర్గతం చేయాలి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ



**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** జనాభా ప్రతిపాదికన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, చట్టబద్ధత కల్పించాలని, సమగ్ర కుల గణన నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ డిమాండ్ చేశారు .తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు బుధవారం బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, చట్టబద్ధత కల్పించాలని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ మాట్లాడుతూ, రానున్న ఆర్థిక సంవత్సరం నుండే జనాభా ప్రతిపాదికన బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని, అప్పుడే బీసీలకు న్యాయం జరిగి, విద్యా, ఆర్థిక, సామాజిక రంగాల్లో బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బీసీలకు బడ్జెట్ కేటాయింపులు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బీసీలకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చూపిస్తున్నాయని ఆరోపించారు. జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని, ప్రత్యేకంగా విద్యారంగం అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబన కోసం బీసీ సబ్ ప్లాన్ అత్యవసరమని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణన నివేదికను వెంటనే ప్రజల ముందుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుల గణన నివేదికను దాచిపెట్టడం ద్వారా బీసీల హక్కులను కాలరాస్తున్నారని, ఇది తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే బీసీల సమస్యలకు శాశ్వత పరిష్కారమని, ప్రజాస్వామ్య పోరాటాల ద్వారా తమ హక్కులు సాధించుకునేంత వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం ఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్, పడాల శివతేజ, ఎల్లపు రాజశేఖర్, మైనార్టీ విభాగం జిల్లా నాయకులు వసిమొద్దీన్, సీపతి సాయికుమార్, బూర రవీందర్, గణవేని సగేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం (11 న ) ముగ్గుల పోటీలు



**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల నిర్వహణ పై బుధవారం సమీక్ష సమావేశంను మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్య నిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వివిధ బాధ్యులు, మహిళా సభ్యులతో చర్చించి ఆదివారం ఉదయం 10 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. టీఎన్జీవో ల కుటుంబాల మహిళలతోపాటు, పరిసర ప్రాంత మహిళలు కూడా పాల్గొనవచ్చన్నారు. ప్రథమ బహుమతి 3 వేలు , ద్వితీయ 2 వేలు , తృతీయ ఒక వెయ్యి అలాగే సన్మానంతోపాటు, పిల్లలకు ప్రోత్సాహ బహుమతులు, పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదానికి ఆసక్తి ఉన్న వారు తమ పేర్లను ఎ. సునీత 70133 52118, పి.స్వర్ణలత 81795 67012, డి కమల 94930 01468, వి . పద్మాంజలి 90105 00073 ల వద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పోటీలు మంచిర్యాల కలెక్టరేట్ రోడ్ లోని హౌసింగ్ సొసైటీ వినాయక మండపం వద్ద నిర్వహించబడుతుందని , రంగులు, అలంకరణ వస్తువులు స్వయంగా సమకూర్చుకోవాలని న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పొన్నమల్లయ్య, జిల్లా నాయకులు హబీబ్ హుస్సేన్,భూముల రామ్మోహన్ సీపతి బాబురావు, అరుణ, సునీత, స్వర్ణ, రమాదేవి, పుష్పలత తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలి

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆదేశాను సారంగా జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల దినకర్, జిల్లా సహాయ కార్యదర్శి పడాల శివతేజ లు మంచిర్యాల తహసీల్దార్ కు బీసీ సబ్ ప్లాన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలని బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన వివరించారు . రానున్న రోజుల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన ప్రజలకు అవగాన కల్పిస్తూ జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.





## 13 వ బెటాలియన్ కార్యాలయం గుడిపేట లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా లోని 13 వ బెటాలియన్ కార్యాలయం గుడిపేట లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు అలాగే టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో 13 వ బెటాలియన్ కమాండెంట్ పి వెంకట్ రాములు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా 13 వ బెటాలియన్ కార్యాలయంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి వచ్చి ఈ కార్యాలయం లో మొత్తం 25 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు కలిపి రెండు రోజుల లో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలన్నారు . జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు .. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఎ ఓ షేక్ గౌస్, సంతోష్ , ప్రద్యున్న శర్మ, 13 వ బెటాలియన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు, చట్టబద్రత కల్పించాలని వినతి



**జన్నారం,జనవరి7(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేశ్ వర్మ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎండి ఇలియాస్ బీసీలకు చట్టబద్రత కల్పించాలని, సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరుతూ బుధవారం రోజున మండల ఇన్చార్జి తహశీల్దార్ రామ్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన రానున్న రోజులలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## పవిత్ర గంగాజలం కోసం హస్తినామడుగు చేరుకున్న మెస్రం వంశస్థులు.



**జన్నారం,జనవరి7(ప్రజాజ్యోతి):** ఆదివాసీల ఆరాధ్య దైవం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా కేస్లాపూర్ నుండి కాలినడకన బయలుదేరిన వారు బుధవారం రోజున కలమడుగు హస్తిన మడుగు కు చేరుకున్నారు.కలమడుగు గోదావరి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.హస్తిన మడుగు నుండి పవిత్ర గంగాజలం ను సేకరించి తిరుగు ప్రయాణం అయ్యారు.

# ఉపాధి హామీ పనుల్లో కమిషన్లు రావనే ఉద్దేశం

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ): : పాధి హామీ పనుల్లో కమిషన్లు రావనే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకవచ్చిన విబి జి రాం జీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు . ఉపాధి హామీ పథకం కింద పేదలకు మరిన్ని పని దినాలు కల్పించి వారికి ఆదాయాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబి జి రాం జీ బిల్లు పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బుధవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉపాధి కల్పించి వారికి మరింత ఆర్థిక ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశం తో మోదీ తీసుకువచ్చిన విబి జి రాం జీ బిల్లును కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు బిల్లు పై అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు అపోహలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ బిల్లు కి పెట్టిన పేరు పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ఈ బిల్లుకు ఉన్న పేర్లను తెలుసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు కంటే ముందు నెహ్రూ పేరు ఉండేదని మరి ఆ పేరును అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మార్చిందని ప్రశ్నించారు. ఈ విబి జి రాం జీ బిల్లు వికసిత్ భారత్



లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి వారికి గతంలో ఉన్న 100 రోజులు ఉన్న పని దినాలను 125 రోజులు వారికి మరింత ఆర్థిక లబ్ధి చేకూర్చే విధంగా ఈ బిల్లు రూపొందించారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఈ బిల్లు పై తప్పుడు ఆరోపణలు మానేయాలని హితువు పలికారు. ప్రజలు ఎవరు కూడా ఈ బిల్లు పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షమం కోసం కృషి చేస్తూ భారత దేశాన్ని ప్రపంచంలోనే నంబర్ 1 దేశంగా చేయడానికి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోలి రాము, వెరబెల్లి రవీందర్ రావు, ముత్తె సత్తన్న, జోగుల శ్రీదేవి, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, మోటపలుకుల తిరుపతి, మాధవరపు వెంకట రమణ రావు, రాపర్తి వెంకటేశ్వర్లు, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, రంగ శ్రీశైలం, గద్దం స్వామి రెడ్డి, వీరమల్ల హరి గోపాల్, బేతు రవి, గోపతి రాజయ్య, కరుకూరి మధుకర్, మిట్టపల్లి మొగిలి, కృష్ణ దేవరాయలు, బుద్దారపు రాజమౌళి , తదితరులు పాల్గొన్నారు



# కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు ఐదు నెలల వేతనాలు చెల్లించాలి

కెరమెరి జనవరి 7 ప్రజా జ్యోతి: సిర్పూర్ కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ సిఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో కెరమెరి మండల కేంద్రంలో కార్మికుల మద్దతుతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయూ మండల కన్వీనర్ కుటికేల ఆనంద్‌రావు మాట్లాడుతూ, వేతనాలు చెల్లించకపోవడంతో మున్సిపల్ కార్మికులు గత 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామపంచాయతీ వర్కర్లందరితో కలిసి విధులు బహిష్కరించి చలో కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడికి సిద్ధమవుతామని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండలంలోని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఐకేపీ వివోఏలు, మధ్యాహ్న భోజన కార్మికులు సహా అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి చలో కాగజ్‌నగర్‌కు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ మండల కో–కన్వీనర్ మడవి అనిల్‌కుమార్, తిరుమల సంతోష్, కుటికేల నాగేష్, వాగ్మారే గోపి, టి. మల్లేష్, మల్లెల వెంకటేష్, రాజు, తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మిగిలిన వైన్యం.

ప్రజలపై ఎందుకింత కక్ష.. ప్రశ్నించే తత్వాన్ని అణిచే వ్యవస్థ!

కొమురం భీం జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అంటేనే అడవుల నిలయం, సహజ వనరుల సంపదకు ప్రతీక. అందమైన సెలయేళ్లు, జలకళతో కళకళలాడే ప్రాంతంగా ఒకప్పుడు పేరు పొందిన ఈ జిల్లా నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు పోరాటాలకు పురిటిగడ్డగా, ప్రశ్నించే తత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న ఈ ప్రాంతం నేడు ప్రశ్నించడమే తెలియని పరిస్థితికి చేరిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాడు బానిస బతుకులకు చరమగీతం పాడేందుకు "మావా నాటే మావే రాజు, "మా ఊర్లో మా రాజ్యం" అంటూ పెత్తందారీ వ్యవస్థపై తిరగబడ్డ ఈ ప్రాంతం, జల్‌ఉజంగల్‌ఉజమీన్ నినాదంతో నీళ్లు, అడవులు, భూమి తమవేనని పోరాడిన చరిత్ర కలిగిన ప్రాంతం. అయితే అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఆధిపత్య వ్యవస్థలు ఈ ప్రాంతాన్ని అణచివేస్తూ, ప్రజల్లో అమాయకత్వం, భయం, బానిసత్వాన్ని పెంచుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకంగా జిల్లాలో పేద విద్యార్థులకు నేటికీ నాణ్యమైన విద్య అందని దుస్థితి నెలకొంది. సరైన మౌలిక వసతులు లేక అనేక మంది విద్యార్థులు చదువును మధ్యలోనే వదులుకుంటున్నారు. మరోవైపు స్థానికంగా పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు కూడా లభించక, ధర్నాలుఉదీక్షలు చేయాల్సిన పరిస్థితి రావడం అత్యంత బాధాకరమని ప్రజలు అంటున్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు ప్రజల సంక్షమం కోసం పనిచేయకుండా, సహజ సంపదను దోచుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. విద్యా వ్యవస్థపై పర్యవేక్షణ లేకపోవడం, హాస్టళ్లలో అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. పర్యవేక్షణ అధికారులు శాతం




వాటాలకు అలవాటు పడ్డారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాలో విద్యా వ్యవస్థపై, ముఖ్యంగా హాస్టళ్ల పనితీరుపై ప్రత్యేక విచారణ చేపట్టాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యమైన విద్య అందించే బాధ్యతాయుతమైన అధికారులను నియమించి జిల్లా విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీలకు ఇప్పటికీ సరైన రోడ్డు సదుపాయాలు లేకపోవడం, వర్షాకాలంలో జిల్లా కేంద్రానికి రాకపోకలు నిలిచిపోవడం అభివృద్ధి ఎంత వెనుకబడి ఉందో చాటుతోంది. అభివృద్ధి అంటే కేవలం కాగితాల లెక్కల్లోనేనా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకున్నట్లు శాసనసభల్లోనూ చర్చకు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అవినీతి అధికారులను తొలగించి, నిజాయితీగా ప్రజాసేవ భావంతో పనిచేసే అధికారులను నియమించి జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు

మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 133 వ వివేకనంద జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలను రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 12 వరకు లక్షట్టిపేట్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు . ఆసక్తిగల క్రీడాకారులు తమ ఆధార్ కార్డు , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని ఈ నెల 8 లోగా




మంచిర్యాల బాలుర పాఠశాల మైదానంలో ప్రాబబుల్స్ ఎంపిక పోటీలు జరుగుతాయని తెలిపారు . ఎంపికైన వారికి కబడ్డీ కిట్ మొదటి బహుమతి 15 వేలు , రెండో బహుమతి 10 వేలు మరియు సీఎం కప్పు ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసి సీఎం కప్పుకు జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు .కావున కబడ్డీ క్రీడాకారులు అందరూ సెలక్షన్ ప్రబబుల్స్ కు రాగలరని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కే కార్తీక్ , ప్రెసిడెంట్ ఈ.రామచందర్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్.9 96371971/9912029691 అని వివరించారు .

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 07 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో గల బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో గల కార్యనిర్వహక అధికారి కార్యాలయంలో జాతర మహోత్సవ నిర్వహణపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి జిల్లా ఎస్.పి. నితిక పంత్, అదనపు ఎస్. పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు సందర్భంగా కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31 వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులు సులభంగా దర్శనం చేసుకునేందుకు వరుస క్రమంలో వెళ్లేలా భారీ కేడ్లు ఏర్పాటు చేపట్టాలని, జాతరకు ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు వచ్చే వాహనాలు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్కింగ్ స్థలం, దుకాణ సముదాయాలు క్రమ పద్ధతిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, జాతరలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, భక్తులకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రెబ్బెన నుండి గంగాపూర్ వరకు రహదారిపై దుమ్ము లేవకుండా ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జాతరలో విద్యుత్ కోత లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షంచాలని తెలిపారు. జాతరలో తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు భక్తుల సౌకర్యార్థం బస్సులు నడపాలని, జాతరకు వచ్చే భక్తులకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణి అధికారులు జాతరకు వచ్చే భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, జాతరలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జాతరను విజయవంతం చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరమ్మ, పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్, దేవాదాయ శాఖల అధికారులు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర శ్రామిక మంత్రి మనసుఖ్ మాండవియా ను కలిసిన బీఎంఎస్ ప్రతినిధి బృందం

**సమస్యల పై మంత్రి సానుకూల భరోసా**

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం న్యూ ఢిల్లీలో కేంద్ర శ్రమ, ఉపాధి మంత్రి డాక్టర్ మనసుఖ్ మాండవియా ను కలిశారు ., శ్రామికులతో సంబంధం ఉన్న జాతీయ ప్రాధాన్యత గల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఒక నివేదిక ను (మేమోరాండం) వారు కేంద్ర శ్రామిక మంత్రికి సమర్పించారు . బీఎంఎస్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూల వైఖరి ప్రదర్శించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందానికి బీఎంఎస్ మహాసభా కార్యదర్శి రవీంద్ర హిమ్‌తే నాయకత్వం వహించారు. వివరాలను ప్రధాన కార్యదర్శి రవీంద్ర హిమ్‌తే తెలిపారు . బీఎంఎస్ తమ నివేదికలో ప్రధానంగా కేంద్ర మంత్రి కి ఇచ్చిన డిమాండ్ల వివరాలు ఇలా ఉన్నాయి . ఈపీఎఫ్ , ఈఎస్‌ఐ వేతన పరిమితిని పెంచాలని - కనీస పెన్షన్ మొత్తాన్ని ఒక వెయ్యి నుంఛి గణనీయంగా పెంచాలని - భారత శ్రమ సదస్సు ( ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్) ను త్వరగా నిర్వహించాలన్నారు .అలాగే బోనస్ లెక్కింపు పరిమితిని పెంచాలని, గ్రాట్యుటీ అర్హతను ప్రస్తుతం ఉన్న 15 రోజుల నుంఛి 30 రోజులుగా పెంచాలన్నారు .- అన్ని పథక కార్మికుల వేతనాలు మరియు ప్రోత్సాహక మొత్తాలను పెంచాలన్నారు .బీఎంఎస్ ప్రతినిధి బృందం ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల దయనీయ స్థితిని విపులంగా కేంద్ర మంత్రికి వివరించారు . అలాగే ఐఓసీఎల్, ప్రైవేటు టెలికాం సంస్థలు, రాష్ట్ర విద్యుత్ బోర్డులు, ఈఎస్ఐసీ, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, కుడాంకులం అణు ప్రాజెక్టు వంటి సంస్థలలో ఉన్న సమస్యలను ప్రతినిధి బృందం ప్రత్యేకంగా ప్రస్తావించింది. బీఎంఎస్ ప్రభుత్వం దగ్గర కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులేషన్ అండ్ అబోలిషన్) చట్టం, 1970లోని సెక్షన్ 25(2)(5)(ఏ )ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆ చట్టంలో పేర్కొన్నది ఏమిటంటే "కాంట్రాక్ట్ కార్మికుడికి అదే సంస్థలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగికి ఇచ్చే వేతనాలతో సమానమైన వేతనాలు ఇవ్వాలి." కార్మికుల హక్కులపై దుర్వినియోగం , వేధింపులు చేస్తున్న కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ రవాణా రంగంలోని అన్ని రకాల డ్రైవర్ల కోసం ఒక సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలని కూడా ప్రతినిధి బృందం కోరింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఐపిఓ అంశంపై, శ్రమ మంత్రి ఆర్థిక మంత్రితో చర్చించి తక్షణ పరిష్కారం కోసం హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సురేంద్రకుమార్ పాండే, జాతీయ ఆర్గనైజషన్ సెక్రటరీ బి. సురేంద్రన్, జాతీయ సెక్రటరీ గిరీష్ ఆర్య , రామనాథ్ గణేశే, అలాగే ప్రాంతీయ సంస్థాగత సెక్రటరీ అనుపమ్ లు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి అన్ని అంశాలను శ్రద్ధగా విని, వాటి ప్రభావాలపై చర్చించి, ప్రభుత్వం ఈ డిమాండ్లపై గంభీరంగా ఆలోచించి త్వరలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని హామీ ఇచ్చారని బీఎంఎస్ మహాసభా కార్యదర్శి రవీంద్ర హిమ్‌తే తెలిపారు .





# కోవా అంటే ఖార్జనికి దగ్గరగా లక్ష్మ అంటే అభివృద్ధికి వరాల అమ్మగా

**జిల్లా సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే అడుగులు**

**పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే: కోవలక్ష్మ**

**ఎమ్మెల్యే తో త్వరలో ప్రజాజ్యోతి పత్రిక ముఖాముఖి**

**ఆసిఫాబాద్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** ఓకేపార్టీని నమ్ముకుని ప్రజల మన్నలనలు పొందుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, జిల్లా కు ఎమ్మెల్యే అయిన సామాన్యులకు కష్టనష్టాల్లో నిరంతరం తోడుండే దేవత అంటారు ఆమెను జనులందరూ.. ఆమె పేరు కోవలక్ష్మ ఎమ్మెల్యే మేడం అంటే ఆధారిస్తుంది అమ్మ అంటే ప్రేమను పంచుతుంది.సమస్యలు ఉన్నాయంటే జిల్లా సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే అడుగులు వేస్తుంది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కొముురంభీం ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే కోవ లక్ష్మ హైదరాబాదులోని ప్రగతిభవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేసినప్పటికీ కళాశాల వద్ద బోర్డు ఏర్పాటు చేయలేదని అన్నారు.కళాశాలకు సంబంధించిన వెబ్ సైట్ లోను కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు నమోదు చేయాలని కోరారు. దీంతోపాటు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బట్టి విక్రమార్కను కోరినట్లు ఎమ్మెల్యే కోవ లక్ష్మ పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనుమండ్ల జగదీష్ తదితరులు ఉన్నారు.

# బీజేవైఎం మండల నూతన కమిటీ ఎన్నిక.

జన్నారం మండల బిజెపి నూతన కమిటీని బీజేవైఎం మండల అధ్యక్షుడు కందుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా గొల్ల అక్షయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా చౌక మహేష్, కార్యదర్శిగా కుదురుపాక రాజు,సోషల్ మీడియా సభ్యుడిగా రంగు రాకేష్, కార్యవర్గ సభ్యులుగా కొండపర్తి వేణు సిరికొండ అనిల్ పుట్టకొప్పుల నరేష్ ఓరగంటి అనిల్ లను అధ్యక్షుడు కందుల రమేష్ నియమించారు. ఈ సందర్భంగా కందుల రమేష్ మాట్లాడుతూ మరింత కృషి చేస్తామని అన్నారు



# జిల్లా పశుసంవర్ధక శాఖలో టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లా పశుసంవర్ధక శాఖలో టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. జిల్లా పశు సంవర్ధక శాఖలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు అందరికీ యూనియన్ లో సభ్యత్వం కల్పించినట్లు, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవోస్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు ఏవైనా గాని, వాటిని పరిష్కరించే విషయంలో టీఎన్జీవో యూనియన్ ముందు ఉంటుందని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఇ. శంకర్ యూనియన్ గొప్పతనాన్ని వివరించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, జిల్లా ఉపాధ్యక్షులు జాడి రామ్ కుమార్, తంగళ్లపల్లి తిరుపతి,జిల్లా



సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల ఫోరం అధ్యక్షురాలు విజయ భారతి , మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రకాశ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేశ్, జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ గంగారం, సభ్యులు గంగమల్లు, సత్తయ్య, ఇందిరా, సోనీ, శృతిలయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాల మేరకు సౌకర్యాల కల్పన

**.రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 7 ప్రజా జ్యోతి :** జిల్లాలో ప్రజల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించి జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల కార్యచరణను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మందమర్రి తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, ఆర్.టి.సి. డి.ఎం. లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మందమర్రి ప్రాంత ప్రజల సౌకర్యార్థం మందమర్రి పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యచరణ ప్రారంభించడం జరిగిందని, బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ మందమర్రి ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేయడం జరిగిందని, 2, 3 నెలలలో ప్రారంభించి సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. మందమర్రి నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ 4 బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ నుండి కాటారం, కాళేశ్వరం వరకు ప్రజల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల సమయానికి ఇబ్బందులు లేకుండా బస్సుల రవాణాకు సహకరించాలని తెలిపారు. ఆర్థిక అభివృద్ధికి దాదాపు 20వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణ సదుపాయాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని ఆర్. కె.1



ప్రాంతంలో 15 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ నిధులతో క్రిస్టియన్ స్మశాన వాటిక లో అంతర్గత రహదారి నిర్మాణం, వేచి ఉండు గది/ డ్రెస్సింగ్ రూమ్, ఫెన్సింగ్ ఇతర పనులకు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. సింగరేణి సి ఎం డి ద్వారా మంజూరు చేసుకుని 15 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి ఉన్నట్లయితే నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పటిష్టమైన లైటింగ్ వ్యవస్థ కొరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన టవర్ వగన్ వెహికల్ ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటివరకు 30 లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రామకృష్ణాపూర్ ప్రాంతం కొరకు 3 మంజూరు అయ్యాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలో లే అవుట్లను సక్రమంగా చేపట్టి రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. .. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసిన హిందూ స్మశాన వాటిక పనులను 2 నెలలలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు కొరకు మంజూరు చేసిన వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వార్డులు, పబ్లిక్ ప్రాంతాలలో సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న మంచిర్యాల సిమెంట్ కంపెనీ కార్మికుల రిలే నిరాహార దీక్ష

**మూడవ రోజుకు చేరుకున్న దీక్షలు**

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఖఅకాల తొలగింపు కార్మికులకు సర్వీస్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా లోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయి .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంసీసీ గేట్ ముందు సోమవారం నుంచి ప్రారంభించిన కార్మికులు, వారి కుటుంబ సభ్యుల రిలే నిరాహార దీక్ష బుధవారం మూడవ రోజుకు చేరుకున్నది . షరా మామూలు లాగానే కార్మికులు తమ డిమాండ్లతో కూడిన ప్లే కార్డ్ లు చేత పట్టుకుని తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు , మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసిసి ) గతంలో మూత పడటంతో వందలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడ్డారని , తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మళ్ళీ వేడుకున్నారు రిట్రెంచ్మెన్ విధానం ద్వారా కంపెనీ యాజమాన్యం అకాలంగా తొలగించిన కార్మికులందరికీ ఒక్కొక్కరికి సర్వీస్ నష్టాన్ని 50 లక్షల వరకు జీవిత పరిహారం ఇవ్వాలన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపిస్తే అనేక విద్యార్థులకు ఉపయోగకరం

**మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్**

**ఆసిఫాబాద్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ కోరారు.బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మండలంలోని వివిధ విద్యాలయాలను ఆయన సందర్శించి అక్కడ విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నమన్నారు. ఆయన మాట్లాడుతూ..కెరమెరి చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కువ ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులే అధికంగా ఉన్నారని రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపిస్తే వేలాదిమంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఇంటర్ పూర్తయిన తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక అక్కడే చదువు మానేసి పరిస్థితి ఉందని చాలా మట్టుకు విద్యార్థులు ఇంటర్ తర్వాత డ్రాపవుట్స్ అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న మండలాల విద్యార్థులకు ఉన్నత చదువు చదువుకునే అవకాశం ఉందని ఆకాంక్షించారు. మండలంలోని విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తీవ్రంగా నీటి సమస్య ఉందని ఇంటర్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.బీసీ యువజన సంఘం నాయకులు అంజన్న, తిరుపతి,జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 7 ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి




**నస్పూర్ జనవరి 7, ప్రజా జ్యోతి :** ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్)- 2013 చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని, మహిళల సంక్షేమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్ లైన్ షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న మహిళలు ఫిర్యాదు కొరకు స్థానిక కమిటీని సంప్రదించవచ్చని, ఈ కమిటీలలో ఫిర్యాదు చేసిన 90 రోజులలో విచారించిన తరువాత 10 రోజులలో ఫిర్యాదు నివేదికను సంబంధిత జిల్లా అధికారికి సమర్పించడం జరుగుతుందని, నివేదిక అందిన 6 నెలల సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులో తుది తీర్పు సంతృప్తికరంగా లేనట్లయితే అప్పీలు కొరకు ట్రిబ్యునల్/ న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పని ప్రదేశాలను మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే సదరు ఫిర్యాదుదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. సంఘటన జరిగిన 3 నెలల వ్యవధిలోగా ఫిర్యాదు చేయాలని, మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 181 ఏర్పాటు చేయడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చట్టం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబాలకు సహాయం

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 07 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ చెట్టి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన తన తోటి మిత్రుల సహకారంతో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టుపల్లి గ్రామ పంచాయతీలోని ముగ్గురు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా, పేదల సహాయం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకోవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు అయిల్లా శంకర్, రాధాకృష్ణ, శ్రీధర్, సిద్దంకి రాకేష్, డేవిడ్ రాజ్, మహ్మద్ అప్పు, అంగుకూరి మహేష్, మొహమ్మద్ అక్రమ్, పోగర్త వెంకటేశ్వర్లు, నల్లూరి నవీన్, మరిశెట్టి కిరణ్, అఫ్రోజ్, షోయబ్, మారుబోయిన పుల్లయ్య, మారుబోయిన సాంబమూర్తి, పోగర్త నాని, పోగర్త నాని బ్రహ్మం తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో 2026 వార్షిక హాలిడేస్

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో 2026 వార్షిక ఏడాదికి సంబంధించిన హాలిడేస్ ఉత్తర్వులను సింగరేణి జీఎం ( పర్సనల్) ఐ ఆర్ అండ్ పిఎం విడుదల చేశారు. పూర్తి వివరాల ప్రకారం జనవరి 26న (సోమవారం) రిపబ్లిక్ డే, మార్చి 3న (మంగళవారం) హెూలీ, ఏప్రిల్ 14న ( మంగళవారం ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బర్త్ డే, మే 1న ( శుక్రవారం) మే డే, జూన్ 26న (శుక్రవారం) మొహర్రం, ఆగస్టు 15న (శనివారం) ఇండిపెండెన్స్ డే, అక్టోబర్ 2న (శుక్రవారం) మహాత్మా గాంధీ జయంతి, అక్టోబర్ 20న (మంగళవారం) దసరా( విజయదశమి), నవంబర్ 8న (ఆదివారం) దీపావళి వార్షిక హాలిడేస్ లను పెయిడ్ హాలిడేగా ఉత్తర్వుల్లో తెలిపారు. ఇక అదే విధంగా జనవరి 15న (గురువారం) సంక్రాంతి, మార్చి 21న (శనివారం) రంజాన్ ( ఈద్-ఉల్-ఫితర్), డిసెంబర్ 25న (శుక్రవారం) క్రిస్మస్ పండుగలకు ఆప్షనల్ పెయిడ్ హాలిడేగా సెలవు దినాలను ప్రకటిస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేశారు . ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ పండుగ తేదీల్లో ఏమైనా మార్పులతో కూడిన ఉత్తర్వులు జారీ చేసినట్లయితే అప్పుడు మాత్రమే మార్పులు ఉంటాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో బుధవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని, తన చిన్నతనంలోనే చూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపి తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశాడని,



చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని, విప్లవత్మకమైన మార్పుతో 6 చుక్కలతో 250 గుర్తులు రూపొందించాడని, ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ లిపి కి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల కేసి గౌరవించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపూర్ బాలాజీ జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి:** రెబ్బెన మండలం గంగాపూర్ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సుగుణక్కను ఘనంగా సన్మానించారు. ఈ నెల 30 నుంచి ప్రారంభం కానున్న స్వామివారి కల్యాణోత్సవం, జాతర ఏర్పాట్లను ఆమె పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇంచార్జి కిషన్ గౌడ్, ఆర్టిఏ మెంబర్ లావుడ్య



రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ శ్యామ్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భట్టుపల్లిలో నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం, విద్యార్థులకు సహాయం

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 07 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీ సీబాబు కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రాజేందర్ జాదవ్, ఉప సర్పంచ్ కర్ల లావణ్యతో పాటు వార్డు సభ్యులు మెశ్రం ఉమ, నరేష్, చెట్టి వెంకటేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్, సహాయ ఉపాధ్యాయులు సురేందర్ ఆధ్వర్యంలో జరగగా, ముఖ్య అతిథిగా భట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పవన్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బెడ్‌షీట్లు, అవసరమైన కిట్లు పంపిణీ చేశారు. అలాగే 12వ వార్డు సభ్యుడు చెట్టి



వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పిప్పిరి రాధాకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.

# పరందోలి, ముఖదంగుడా గ్రామాలకు త్రీఫేస్ లైన్ ఏర్పాటు కోసం వినతి

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి :** పరందోలి, ముఖదంగుడా గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేందుకు, అలాగే శంకర్ లొద్ది అటవీ ప్రాంతంలో కొలువుదీరిన ఆదివాసుల ఆరాధ్యదైవం కపిలాదేవి పుణ్యక్షేత్ర గృహ వద్ద విశ్రాంతి గది నిర్మాణానికి అవసరమైన అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అటవీ శాఖ కార్యాలయ పాలన అధికారి, అసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీర్ శ్యామ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్, పరందోలి సర్పంచ్ రాథోడ్ పుష్పలత చరన్, ఆలయ పూజారి లచ్చు పటేల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కాటె మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్, టౌన్ జనవరి7 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దస్నాపూర్, ఆర్ ఆర్ కాలనీ, జానకపూర్ వార్డుల్లో అసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఈరోజు పర్యటించారు. ఈ సందర్భంగా సైడ్ డ్రైనేజ్, సీసీ రోడ్ కల్వర్ట్స్ పనులను కొబ్బరికాయలతో ప్రారంభించారు. శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తున్నదని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఇరుకుల మంగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ నిజాం, విశ్వనాథ్ మోర్లే, వెంకటేష్ అజ్మీరా, అబ్బు వెంకటేష్, బాలు బాలేష్, ఇస్నాక్, చిన్న సమీర్ షన్నా మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపించాలి ప్రణయ్ కుమార్

**కెరమెరి, జనవరి:7 ప్రజా జ్యోతి:** కెరమెరి మండలంలో మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ కోరారు. బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మండలంలోని వివిధ విద్యాలయాలను ఆయన సందర్శించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, కె రమెరి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు ఉన్నారని, రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపిస్తే వేలాది మంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే, విద్యార్థులు ఇంటర్ పూర్తయిన తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక చదువును మానేస్తున్నారని, చుట్టుపక్కల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే యువతకు ఉన్నత చదువు చదివే అవకాశం కలిగే అవకాశముందన్నారు. అయితే, మండలంలోని విద్యాలయాల్లో మౌలిక వసతులు మెరుగ్గా ఉండాలి. జూనియర్ కళాశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇంటర్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు అంజన్న, తిరుపతి, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి , కోల్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఇది ఒక శుభవార్త




సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి మరియు కోల్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఇది ఒక శుభవార్త సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ లు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు . తమ అసోసియేషన్ నిరంతర కృషి ఫలితంగా, కుటుంబ పెన్షన్ పొందే ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించిందని, కోల్ ఇండియా పెన్షనర్లకు కుటుంబ పెన్షన్ ప్రక్రియపై కీలక మార్పులని అన్నారు . సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున, పెన్షనర్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులపై ధన్‌బాద్‌లోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పూర్తి వివారాలను విన్నవించినట్లు తెలిపారు . తమ వెల్ఫేర్ అసోసియేషన్ విన్నపం పై సానుకూలంగా స్పందించిన కమిషనర్ పెన్షన్ ప్రాసెసింగ్ కేంద్రమైన ఎస్బిఐ- ధన్‌బాద్ ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఆ వివరాలను తెలిపారు .

**కొత్త మార్గదర్శకాలు ఇవే:**

1. స్థానిక శాఖల బాధ్యత: పెన్షనర్ మరణించిన పక్షంలో, వారి కుటుంబ సభ్యులు పెన్షన్ కోసం ఎక్కడైనా దరఖాస్తు చేయవచ్చు: పెన్షన్ ఖాతా ఉన్న బ్రాంచ్ మాత్రమే కాకుండా, పెన్షనర్‌కు ఖాతా ఉన్న ఏ ఇతర బ్యాంకు శాఖలోనైనా లేదా తమకు సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో సంబంధిత పత్రాలను సమర్పించవచ్చు.
2. అధికారుల విధి: స్థానిక ఎస్ బి ఐ అధికారులు ఆ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, మరణించిన వ్యక్తి పెన్షన్‌ను నిలుపుదల చేయాలి. అలాగే, వారసులకు కుటుంబ పెన్షన్ త్వరితగతిన ప్రారంభమయ్యేలా ధన్‌బాద్‌లోని మెయిన్ బ్రాంచ్‌కు వెంటనే నివేదిక పంపాలి.
3. దేశవ్యాప్త అమలు: ఈ నిబంధన కేవలం మన ప్రాంతానికే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న కోల్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులందరికీ వర్తిస్తుంది. ఈ అన్ని విషయాలను సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు గమనించాలని వారు కోరారు .

# ప్రాణం ఉన్నంత వరకు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా

**ఆసిఫాబాద్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** మర్యాదకు మానవాళి ప్రేమకు గగన శీలి శత్రువులను సైతం ప్రేమించే మహా నాయకుడు డొడ్డి గూడ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ భీమ్ రావు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం డొడ్డిగూడ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ ఉపసర్పంచ్ ను అంజనీపుత్ర ఆధ్వర్యంలో ఎండి పిల్లి రవి, డైరెక్టర్ పూసాల వెంకన్న ఆధ్వర్యంలో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దుర్గం భీమ్ రావు మాట్లాడుతూ..గ్రామపంచాయతీ అభివృద్ధికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. నిరంతరం ప్రజల సేవల్లో నిమగ్నమై ఉంటామన్నారు. సన్మానాలు,సత్కరించారాలు తన పదవి



బాధ్యతలు మరింత బాధ్యత బరువును పెంచు తున్నాయని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ గా బాధ్యతలు గ్రామాభివృద్ధికి అర్పితం చేస్తానని చెప్పారు.

# గంటలగూడలో ఎస్డిఆర్ఎఫ్ నిధులతో రోడ్డు మరమ్మతులు



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి:** గంటలగూడ, జనవరి: గంటలగూడ గ్రామంలో ఎస్డిఆర్ఎఫ్ (స్పెషల్ డెవలప్‌మెంట్ రోడ్ ఫండ్) నిధుల ద్వారా రోడ్డు మరమ్మతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కోరెంగ జుగాదిరావు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని రోడ్డు పరిస్థితులు భర్తరిపడని స్థితిలో ఉన్నందున, ఈ మరమ్మతులు స్థానికులకు సౌకర్యాన్ని కల్పిస్తాయని, రవాణా సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ అనిల్, వార్డ్ సభ్యులు మడవి లక్ష్మన్, గ్రామ పటేల్ రాజు, యశ్వంత్ రావు, భీము మరియు గ్రామ స్థాయి ఇతర నాయకులు, ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రోడ్డు మరమ్మతులు సమీప గ్రామ ప్రాంతాల అభివృద్ధికి ఎంత ముఖ్యమో, రవాణా సమస్యల తగ్గింపులో దీని ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. దసర్పంచ్ జుగాదిరావు, ప్రజలకు మెరుగైన మౌలిక సౌకర్యాలను అందించడంలో తమది సహకారం తప్పనిసరి అని, రోడ్డు మరమ్మతులు పూర్తి అయ్యాక గ్రామంలో రవాణా, ఆర్థిక కార్యకలాపాల్లో పెద్ద మార్పు చూడగలమని హామీ ఇచ్చారు.



# ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలి

**ఆసిఫాబాద్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగపూర్ జాతర ఏర్పాట్లపై సమీక్షంచిన జిల్లా ఎస్పీ నితికా పంత్ రాబోయే గంగపూర్ జాతరను శాంతియుతంగా, సక్రమంగా నిర్వహించేందుకు ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి నితికా పంత్ గంగపూర్ ఆలయాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయ పరిసరాల్లో తీసుకోవాల్సిన పోలీస్ బందోబస్తు, రద్దీ నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ నిర్వహణ, అత్యవసర సేవల సమన్వయంపై సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. జాతర సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్థితులు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, రెబ్బన సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేళాల గట్టు పై పుష్కర సన్నాహాలు ప్రారంభం

**జైపూర్, జనవరి 7:(ప్రజా జ్యోతి) :** గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ముందస్తు సన్నాహాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో జైపూర్ మండలంలోని వేళాల గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం మండల అధికారులు పర్యటించారు. వేళాల గట్టు మల్లన్న స్వామి ఆలయం వద్ద భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా స్నాన ఘాట్ల విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తుల కోసం తాత్కాలిక టెంట్ల ఏర్పాటు, మహిళల కోసం ప్రత్యేక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వనజ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి రాకేష్‌తో పాటు గ్రామ సర్పంచ్ దేగ స్వప్న నాగేష్, ఉప సర్పంచ్ సుందిల్లా రాజాలింగు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మార్లవాయి గ్రామ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఉ రూ.91 లక్షల నిధులు మంజూరు

**డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క కృతజ్ఞతలు ఉ జూపల్లి కృష్ణారావు పర్యవేక్షణలో మార్లవాయి పునరుద్ధరణ**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి:** జైనూర్ మండలం మార్లవాయి గ్రామ అభివృద్ధికి మార్గం సుగమమైందని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. మార్లవాయి అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.91 లక్షల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో, సుగుణక్క డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. వివరించినట్టే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గతంలో మార్లవాయి గ్రామాన్ని సందర్శించి, గ్రామ చరిత్ర, సమస్యలు, పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. స్థానిక ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస చేసి పరిస్థితులను నేరుగా అంచనా వేసిన మంత్రి, గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మార్లవాయి గ్రామం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధి పథంలో వెనుకబడిన నేపథ్యంలో, సుగుణక్క మంత్రి జూపల్లికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో రూ.91 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులు ద్వారా ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజబెత్‌ల కాంస్య విగ్రహాల ప్రతిష్ఠాపన, స్మృతి వనం ఏర్పాటుతో గ్రామ అభివృద్ధికి దోహదం అవుతుంది. సుగుణక్క మాట్లాడుతూ, "దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన చరిత్రాత్మక మార్లవాయి గ్రామం ఇప్పుడు అభివృద్ధి పథంలో దూసుకుపోనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు," అని తెలిపారు

## భట్టిని కలిసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన కోవలక్ష్మ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి:** ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను బుధవారం ఏమెల్యే కోవ లక్ష్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాల కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేసినప్పటికీ కళాశాల వద్ద బోర్డు ఏర్పాటు చేయనటంతో, కళాశాల వెబ్‌సైట్‌లోను కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును నమోదు చేయించాలని కోరారు. అదేవిధంగా, చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కూడా బట్టి విక్రమార్కు ఎమ్మెల్యే కోవ లక్ష్మ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మ, తన వెంట ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనుమండ్ల జగదీష్తో కలిసి, నియోజకవర్గ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు



# ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత బలో పేతం చేయాలి

**విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమాలు**

**సిర్పూర్ (టి)లో పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ప్యానెల్ బృందం**

**సజనవరి 7, సిర్పూర్(టి) నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సిర్పూర్ (టి) మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్య ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని పలు పాఠశాలలను సందర్శించిన ప్యానెల్ బృందం ఎంపీపీ ఎస్ గోవిందాపూర్, ఎంపీపీస్ మాకిడి, ఎంపీపీస్ లింబుగూడ, రావణపల్లి ప్రాథమిక పాఠశాలలను ప్యానెల్ బృందం సందర్శించి సమగ్రంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యాబోధన విధానం, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతుల పరిస్థితి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం విద్యా ర్థుల అభ్యాస స్థాయిని అంచనా వేసేందుకు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరిశీలించారు. పర్య వేక్షణ అధికారులు ప్యానెల్ బృందం మాట్లాడుతూ... విద్య ప్రమాణాలు మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు నిరంతరం శ్రద్ధ



వహించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యాదించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ లక్ష్మణ్, టీం మెంబెర్స్ కిరణ్ కుమార్, దామోదర్ పాఠశాలల హెడ్మాస్టర్లు రజిత, శ్రావణి, ఉపాధ్యాయులు జలపతి, రాము కార్తీక్, సరిత పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**నస్పూర్, జనవరి7, ప్రజా జ్యోతి :** మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల కేంద్రంలో సాయి దృష్టి అంధుల స్కూల్, వృద్ధశ్రమంలో శ్రీరాంపూర్ కు చెందిన శ్రీపతి రాములుకల్పన దంపతులు అన్నదానం చేశారు. బుధవారం రాములు దంపతుల కుమార్తే శ్రీపతి కిర్తి పూట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వృద్ధాశ్రమంలో పూట్టిన రోజు జరుపుకోవడం పట్ల పలువురు అభినందించారు. ఈ సందర్బంగా శ్రీపతి రాములు-కల్పన దంపతులు మాట్లాడుతూ, తమ కుమార్తె పుట్టిన రోజును వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, ప్రతిఒక్కరు తమకు తొచిన విధంగా నిరాదరణకు గురైన వృద్దులకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీపతి రాములు కల్పన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్ ఫండ్ సంస్థల చేష్టలకి కళ్లెం

**మంచిర్యాలరూరల్ జనవరి 07(ప్రజాజ్యోతి):** అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ సోగ్గాల చంద్రశేఖర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని చెల్లించని చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ సోగ్గాల చంద్రశేఖర్ తెలిపారు. రిజిస్ట్రేషన్

## వెంకటేశ్వరాలయం లో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**మంచిర్యాల, 7, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీ వెంకటేశ్వరాలయం లో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గట్టు ప్రమోద్ శర్మ, అధ్యక్షుడు గోలి వజ్రవేలు, అయ్యప్ప స్వాములు ,బక్తులు ఇందులో పాల్గొన్నారు



## లక్ష్మంపూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ రాందాస్,ఉప సర్పంచ్ శేఖర్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రావు





**జనవరి 7, సిర్పూర్(టి) నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని లక్ష్మంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎంపీ యుపిఎస్ పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన వంటలను పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ గాడి శేఖర్ లతో కలిసి పరిశీలించిన లక్ష్మంపూర్ గ్రామ సర్పంచ్ రాందాస్ అనంతరం,పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఇజార్ హుసేన్ లతో, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం సర్పంచ్ రాందాస్ మాట్లాడుతూ... పాఠశాల పరిసరాలను చేత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లను శుభ్రపరచాలని అన్నారు. ఉపాధ్యాయులు సమ యపాలన పాటించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఏఅదేవిధంగా మధ్యాహ్న భోజ నాన్ని మెనూ ప్రకారం రోజు వారి కార్యచరణలో భాగంగా అందించాలని, స్వచ్ఛమైన రుచికరమైన వంటలు వడ్డించి విద్యార్థులకు అందించాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం...

**రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించిన డబ్బా సర్పంచ్ సంతోష్ డోంగ్రె....**



**చింతలమానేపల్లి:జనవరి 07,(ప్రజాజ్యోతి).ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో డబ్బా గ్రామపంచాయితీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంటట్ ను డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రె కార్యదర్శి కృష్ణ యాదవ్,గ్రామ పెద్దలతో కలిసి రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు .. అనంతరం సర్పంచ్ తో పాటు భాజపా జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం క్రీడాకారుతో కలిసి కాసేపు కబడ్డీ ఆడి ప్రేక్షకులను ఆనందపరిచారు. సర్పంచ్ మాట్లడుతూ క్రీడాలు మానసిక ఒత్తిడి తగ్గించి ఆరోగ్యానికి దోహదపడతాయని, ముఖ్యంగా డబ్బా గ్రామపంచాయితీని క్రీడారంగంలో ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి తన వంతు సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. యువత సహాకారం వల్లనే,ఈ గౌరవం గుర్తింపు వచ్చిందనీ, డబ్బా గ్రామపంచాయితీ యువతకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ డోంగ్రి తో పాటు ఉఫ సర్పంచ్ టాకిరె మౌనిక,భాజపా జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, డబ్బా గ్రామపంచాయితీ కార్యదర్శి కాటవేణి క్రిష్ణ యాదవ్, ఆడెపల్లి సర్పంచ్ కొడిపె సుగుణ భీంరాంవ్,డబ్బా స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ రాంటెంకి దేవాజి, నాయకులు జుమిడి సాగర్, రాంటెంకి దినేష్, మున్నావర్ ఖాన్,బండ శేఖర్ యాదవ్, పార్పెల్లి నర్సింహులు,పోలిస్ కానిస్టేబుల్ మోహిన్ ఖాన్, ఉపాద్యాయులు బుర్ర మహేందర్ గౌడ్,దేవరాజ్,వార్డు సభ్యులు అంగోల్ల చిలుకయ్య, అద్దాల శ్రీకాంత్, జుమిడి బుక్ దేవ్,రాంటెంకి కౌసల్య,రాంటెంకి సుందర,దుర్గం వెంకటేష్,చింతపుడి సదానందం, గ్రామ పెద్దలు డోంగ్రి దామాజి,గొడ్సె లక్ష్మణ్ గౌడ్,అడపా వైకుంఠం,జాగరి శ్రీశైలం,జుమిడి ప్రకాష్,బరిగెల శంకర్, అబ్దుల్ సమద్, డబ్బాగ్రామపంచాయితీ యూత్ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం



**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ ఓటర్ జాబితాల పై వచ్చిన అభ్యంతరాలను ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని వివరించారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని అన్నారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షంచారు. అభ్యంతరాల ఫిర్యాదులను క్షత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15 న విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1న విడుదల చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాల ఫిర్యాదులను చర్చించారు. ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యాలయాలలో తీవ్రంగా నీటి సమస్య

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్**

**ఆసిఫాబాద్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** లింగాపూర్, సిర్పూర్ యూ మండలాల్లో ప్రభుత్వ ఇంటర్ విద్యాసంస్థలు స్థాపించి రెసిడెన్షియల్ హాస్టల్లు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ విద్యాలయాలలో తీవ్రంగా నీటి సమస్య ఉందని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు.బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళ, బుధ వారాలలో సిర్పూర్ యూ, లింగాపూర్ మండలాల్లోలోని వివిధ విద్యాలయాలను ఆయన సందర్శించి అక్కడ విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలాల్లోని చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కువ ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులే అధికంగా ఉన్నారని ఇంటర్ విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపిస్తే వేలాదిమంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా విద్యార్థులు మోడల్ స్కూల్ లో ఇంటర్ పూర్తయిన తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక అక్కడే చదువు మానేసి పరిస్థితి ఉందని చాలా మట్టుకు విద్యార్థులు ఇంటర్ తర్వాత డ్రాపవుట్స్ అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న మండలాల విద్యార్థులకు ఉన్నత చదువు చదువుకునే అవకాశం ఉందని తెలిపారు అదేవిధంగా మండలంలోని విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ విద్యాలయాలలో తీవ్రంగా నీటి సమస్య ఉందని ఇంటర్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.

## ఖమన గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద లైట్లు ఏర్పాటు

**ప్రజా జ్యోతి కథనానికి స్పందన**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి:** ఖమన గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో అంబేద్కర్ విగ్రహం అంధకారంలో ఉందంటూ ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన వార్తకు గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. వార్త వెలువడిన వెంటనే అధికారులు చర్యలు తీసుకొని, గ్రామంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో విగ్రహ ప్రాంగణం పూర్తిగా వెలుగుల్లో మెరిసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజా జ్యోతి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆలస్యమైనా సరే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గ్రామాభివృద్ధి పనులపై అధికారులు మరింత శ్రద్ధ వహించాలని గ్రామస్తులు కోరారు.

# కాంగ్రెస్ గూటికి మత్తడి పేల్చివేత కీలక సూత్రదారి..

**- కాంగ్రెస్ కార్యకర్తల్లో నెలకొన్న ఆందోళన**

**చెన్నూరు జనవరి 07(ప్రజాజ్యోతి):** చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. శనిగకుంట మత్తడి పేల్చివేత కీలక సూత్రదారి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య బుధవారం రోజున మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరగా స్థానికంగా విమర్శల వర్షం కురుస్తోంది. కోవర్టు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనూహ్యంగా బీజేపీ పార్టీలో కీలక పదవిలో కొనసాగుతున్నప్పటికీ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ మారడం వెనక ఆంతర్యం ఏమిటని, గత కొంతకాలంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆక్రమించిన భూములపై సర్వే నిర్వహిస్తుండగా అట్టి భూములను రక్షంచుకునేందుకే అధికారపార్టీలో రంగ ప్రవేశం చేశాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో కీలక పదవులు అనుభవించిన అతగాడు ప్రభుత్వం మారిన వెంటనే మరో పార్టీకి మారడం, నేడు అతను ఆక్రమించిన భూములపై సర్వే నిర్వహిస్తున్న కారణంగానే పార్టీ మారడం సమంజసం కాదని, మత్తడి



పేల్చివేతలో కీలక సూత్రదారిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకొని మచ్చలేని మంత్రికి కొందరు బడా బాబులు రాజకీయ లబ్ది కోసం కోవర్టు రాజకీయాలు నిర్వహించే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పార్టీలోకి తీసుకు వస్తున్నారని స్థానికుల గుసగుసలు వినిపిస్తున్నాయి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగ ప్రవేశంతో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అంటూ స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# అంగన్వాడీ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు వినతించిన రాష్ట్ర కమిటీ**

**ఖానాపూర్ జనవరి 7 (ప్రజా జ్యోతి ):** 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు భద్రత కల్పించాలంటూ తెలంగాణా రాష్ట్ర కమిటీ అంగన్వాడీ టీచర్లు ఆయాలు యూనియన్ ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ను కలిసి సమస్య ను సిఎం రేవంత్ రెడ్డి కి దృష్టికి తీసుకోవాలని యూనియన్ నాయకులు కోరారు ఇందులో అంగన్వాడి టీచర్లకు అదనపు పని బి ఎల్ వో నుంచి తప్పించాలి ప్రి ప్రైమరి ఈసీసి ఇ బోధించుటకు అంగన్వాడీ టీచర్స్ కిమాత్రమే అవకాశం ఇవ్వాలని.అంగన్వాడీ టీచర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తిస్తూ కనీస వేతనం ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ లో ఉన్నవి రిలీస్ చేయాలని రిటైర్ మెంట్ తీసుకునే వాళ్లకు అవకాశంకల్పించి పెన్షన్ ఇవ్వాలని ఈ సమస్యలు వివరించేందుకు ముఖ్య మంత్రి ని కలిసే అవకాశం ఇవ్వాలని కోరారు అసెంబ్లీ లో తమ సమస్యలపై



మాట్లాడాలని,అన్నారు ఇమేరకు సంబంధిత మంత్రిని కలవడానికి అవకాశం కల్పిస్తా అని ఎ మ్మెల్యే ను ఓల్డ్ ఎ మ్మెల్యే క్వార్టర్ లో రాష్ట్ర కమిటీ కోరారు. త్వరలో సమస్య పరిష్కారించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హామీ ఇచ్చారు ఈ నిర్మల్ జిల్లా నాయకులు గుడిసె సంపూర్ణ, వరలక్ష, షహనాజ్ విజయ నిర్మల, మంగమ్మ, లీలా రాణి విశ్వరూప,తదితరులు ఉన్నారు

# మున్సిపల్ ఓటరు జాబితాపై అభ్యంతరాలను గడువులోగా పరిష్కరించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిష నర్ రాణి కుముదిని**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీ ఎన్నికల నిర్వా హణకు సంబంధించి రూపొం దించిన ఓటరు జాబితాలపై వ చ్చిన అభ్యంతరాలు, ఫిర్యా దులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నిక ల సంఘం కమిషనర్ రాణి కు ముదిని అధికారులను ఆదేశిం చారు.బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై ఆమె సమీక్ష సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ నెల 12న వార్డుల వారీగా ఫో టో ఎలక్ట్రోల్ ఓటరు జాబితా లను ప్రచురించడంతో పాటు, 13న డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేస్తామ ని తెలిపారు. అలాగే 16న తు ది పోలింగ్ కేంద్రాల జాబితాతో పాటు, పోలింగ్ కేంద్రాల వారీ గా ఫోటో ఓటరు జాబితాలను ప్రచురించనున్నట్లు వెల్లడించా రు. 2025 సంవత్సరానికి సం బంధించిన మూడో సప్లిమెం టరీ ఓటరు జాబితాను నవంబ ర్ 15న విడుదల చేసినట్లు తె లిపారు. దాని ఆధారంగా గత జనవరి 1న పట్టణ ప్రాంతాల్లో వా ర్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జా బితాలను విడుదల చేసిన ట్లు పేర్కొన్నారు.




ఓటరు జాబి తాలపై వచ్చిన అభ్యంతరాల ను క్షత్రస్థాయిలో పారదర్శకం గా పరిశీలించి, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. ఈ సమావే శంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంత రాలు, ఫిర్యాదులను పరిశీలిం చి పరిష్కరిస్తున్నట్లు కమిషనర్ కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమిషనర్ నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొ న్నారు.



# సైబర్ క్రైమ్ కి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ని ఉపయోగించండి ఎస్సై శ్రీకాంత్

**సారంగాపూర్, జనవరి 07,ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకీ షర్మిల ఐపీస్ ఆదేశాల మేరకు మండలంలోని జౌలి గ్రామంలో వివిధ అంశాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమం లో భాగంగా సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పట్ల అందరూ అవగాహన కల్గి ఉండాలనీ, ఎవరికి కూడా ఓటీపీ, పాస్వర్డ్ లు తెలుపవద్దని ఫోన్ కి వచ్చే అనుమానిత లింకులు, మెసేజ్ లు ఓపెన్ చేయకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైనపుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.రోడ్డు భద్రత నియమాలు వాహనదారులు తప్పకుండా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమ్ము సురేందర్, ఉప సర్పంచ్ కుమ్మరి శంకర్ పోలీస్ సిబ్బంది ప్రణీత్ రెడ్డి, లింగరం, శ్రీలత, అనసూయ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనారోగ్య సమస్యతో ఉరి వేసుకొని మృతి



**సారంగాపూర్, జనవరి 07,ప్రజా జ్యోతి:** మండలంలోని చించొలి బి శివారులో గండి రామన్న పార్క్ ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో హిమయాత్ నగర్ మహారాష్ట్ర కి చెందిన షైక్ గని, వయస్సు 56 సం,అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.అతను మేకల వ్యాపారం చేస్తాడనీ,ఆనారోగ్యం బాగా లేక అతనికి సర్జరీ అయిందనీ, గత కొన్ని రోజుల నుండి వ్యాపారంలో నష్టం రావడంతో తాగుడికి అలవాటు పడ్డాడు. మూడు రోజుల క్రితం వైస్సార్ కాలనీ లో ఉంటున్న అతని ఇద్దరు కుమారులు ఇస్లాం, ఇమ్రాన్ దగ్గరికి వచ్చిడనీ, మృతుని భార్య పర్జనా బేగం దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహన్ని నిర్మల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించామని అన్నారు.

# వికేంద్రీ కృత ప్రజావాణి ని మ రింత బలోపేతం చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి):** జిల్లాలో అమలవుతున్న వికేం ద్రీకృత ప్రజావాణి కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా బు ధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావే శం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల జిల్లా స్థాయి అధికారులు, ఎంపిడిఓ లు, స్పాట్ డైరెక్టర్, స్పాట్ రిసోర్స్ పర్సన్లు, పౌర సమాజ సభ్యుల తో కలిసి గత సంవత్సరంలో సాధించిన పురోగతిని కలెక్టర్ సమీక్షంచారు. వికేంద్రీకృత ప్ర జావాణిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, జవాబుదారీత నం పెంచేందుకు, పౌరులకు మ రింత చేరువ కావడానికి అవ సరమైన మార్పులపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. భవిష్యత్తులో కలెక్టరేట్ ప్రజా వాణి, మండల ప్రజావాణి, వి కేంద్రీకృత ప్రజావాణి ప్రక్రియల ను ఏకీకృతం చేయాలని, అ లాగే మండల ప్రజావాణి ప్రక్రి యను డిజిటలైజ్ చేసి వ్యవస్థీ కరించాలని నిర్ణయించారు. పెన్షన్లు, గృహఅబశ్రీశ్రీజ్యోతి, భూమి వారసత్వం, పిఎం కిసాన్ వం టి రాష్ట్ర స్థాయి మార్గ దర్శకా లు ఉన్న ఫిర్యాదులను ఇకపై ప్రతి సోమవారం నిర్వహించే మండల ప్రజావాణిలో దాఖలు చేయవచ్చని, దరఖాస్తు చేసిన పౌరులకు వినతి పత్రం పొందే హక్కు ఉంటుందని కలెక్టర్ స్ప ష్టం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక - కీలక హామీ అమలు



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7,( ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి వేళ కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువా త వరుసగా పథకాలను అమ లు చేస్తున్న ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న హామీల అమలు పైన ఫోకస్ చేసింది. ఉద్యోగుల బకా యిలను ప్రతీ నెలా నిర్దేశించిన మొత్తంలో విడుదల చేస్తోంది. మహిళలకు ఆర్థికంగా చేదోడు గా నిలిచేందుకు ప్రభుత్వం కొ త్త కార్యక్రమాలను సిద్ధం చే స్తోంది. అదే సమయం లో ప్ర స్తుత పథకాల అర్హత ఉండీ లబ్దిదారులు కాలేకపోయిన వారికి మరో ఛాన్స్ ఇవ్వాలని తాజా గా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక ప్రకటన చేసింది. దీని ద్వారా గతంలో ఇచ్చిన హామీ దిశగా కార్యాచరణ ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వం సంక్షమ పథకాల అమలు విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుం ది. అందులో భాగంగా గృహ జ్యోతి, మహాలక్ష్మ పథకాలకు అర్హత ఉన్నా ఇప్పటికీ లబ్ది పొందినవారి కోసం మరో అవ కాశం కల్పించాలని డిసైడ్ అ యింది. అర్హత ఉన్న అందరికీ అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. అందు కో సం వీరి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు కొత్తగా విధి విధానాలు ఖరారు చేసింది. ప్ర తీ మండల కేంద్రంలోని ఎంపీ డీవో ఆఫీసుల్లో ప్రజా పాలన అధికారులను నియమించిన ప్రభుత్వం వీరి ద్వారా మీరు ప థకాలను దరఖాస్తు చేసుకోవ చ్చని వెల్లడించింది. దరఖాస్తు లను అధికారులు పరిశీలించి మిమ్మల్ని ఆయా పథకాల ల బ్దిదారుల జాబితాల్లో చేర్చను న్నారు. గతంలో కొంతమందికి రేషన్ కార్డులు లేకపోవడం, వి వరాల్లో తప్పులు దొర్లడంతో ప థకాలకు అర్హత సాధించ లేక పోయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. తమ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందరికీ పథకా లు అందిస్తామని ఇచ్చిన హా మీ అమలుకు కట్టుబడి ఉన్నా మని ప్రభుత్వం స్పష్టం చేసింది కాగా, ప్రభుత్వం ఈ తాజాగా కొత్త రేషన్ కార్డులను జారీ చే సింది. దీంతో కొత్తగా రేషన్ కా ర్డు వచ్చిన వారు ప్రభుత్వ పథ కాలకు అర్హత సాధించారు. దీం తో కొత్తగా రేషన్ కార్డు పొంది నవారు ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఎంపీడీవో ఆఫీ సులను సంప్రదించి దరఖాస్తు పెట్టుకోవాలని ప్రభుత్వం సూ చించింది. ఇక మున్సిపల్ వా ర్డుల్లో కూడా ప్రజా పాలన అధి కారులను నియమించింది. వీ రికి కూడా దరఖాస్తులను స మర్పించవచ్చని అధికారులు వెల్లడించారు. గతంలో దర ఖా స్తు చేసుకోనివారితో పాటు గ తంలో తప్పుల వల్ల లబ్ది పొం దనివారు ఇప్పుడు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం క ల్పించింది. గృహలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిం చే గృహలక్ష్మి పథకం కోసం ఆ ధార్, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు లను సమర్పించాలి. ఇక మహా లక్ష్మి పథకం ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యా స్ పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ పత్రాలు సమర్పించాల్సి ఉం టుంది. లబ్ధిదారులకు నేరుగా అకౌంట్లో నిధులు జమ చేయ నున్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయాలు ఆందోళనలో రైతులు



పట్టించుకోని వ్యవసాయ అధికారులు

రోడ్డెక్కి నినదించిన రైతులు



**సిరికొండ, జనవరి 7, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో గత కొంత కాలం నుంచి వ్యాపారస్తులు రైతులను నిండా దోచుకుంటు న్నారు. వ్యాపారస్తులు ఇష్టారీతినా క్రిమిసంహారక మందు లు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుం టున్నారు. ఈ విషయం అధి కారులకు తెలిసినా వారు ఏ మాత్రం స్పందించకపోవడం వ ల్ల రైతులు ఆందోళన వ్యక్తం చే స్తున్నారు. యూరియా అధిక ధరలకు విక్రయించడం వల్ల రై తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. యూరియా ఒక బస్తా ప్రభుత్వం యాప్ లో 266 రూ పాయలు ఉండగా వ్యాపార స్తులు 320 రూపాయలు చొ ప్పున విక్రయిస్తున్నారని అది కూడా ఇతర క్రిమిసంహారక మందు తీసుకుంటేనే (లింకు పెడుతూ) ఎరువులు విక్రయి స్తున్నారని రైతులు వాపోయా రు. ఇటీవల ఓ రైతు ఫిర్యాదు చేసినప్పటికీ కంటితుడుపు చ ర్యగా విచారణ జరిపి చేతులు దులుపుకున్నారు. అంతే కా కుండా అధికారుల ముందు ఎరువులను అధిక ధరలకు వి క్రయిస్తున్నా పట్టించుకోవడం లేదంటూ రైతులు రోడ్డెక్కారు. బుధవారం సిరికొండ మండల కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి ఆందోళ న కు దిగారు. సిరికొండలో వ్యా పారులు తమను నిండుగా దో చుకుంటున్నారని,ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ సొ మ్ము చేసుకుంటున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. సిరి కొండ మండల కేంద్రంలోని ప్ర ధాన రహదారిపై రాస్తారోకో, ధ ర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు ప్రభు త్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎ త్తున నినాదాలు చేశారు. తమ కు సకాలంలో ఎరువులు ఇ వ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఎరువుల కోసం దు కాణాల చుట్టూ తిరుగుతున్న కృత్రిమ కొరత సృష్టిస్తూ తమ ను నిండా దోచుకుంటున్నారని మండిపడ్డారు. తక్షణమే వ్యా పారస్తులపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని, అందుకు సహకరిస్తున్న వ్యవ సాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాం డ్ చేశారు. లేని పక్షంలో ఆందో ళనను మరింత తీవ్రతరం చే స్తామని హెచ్చరించారు.



# మహిళల భద్రతకు, రక్షణకు మొదటి ప్రాధాన్యత కేటాయిం చాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో మహిళల భద్రత, రక్ష ణ చర్యలు జిల్లా పోలీసు యం త్రాంగం మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. బుదవారం తాంసి పోలీ స్ స్టేషన్ లో మహిళా పోలీసు సిబ్బంది నిత్యావసర పనుల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుల్, మహిళా హొంగార్డుచే రి బ్బన్ కట్ చేపించి నూతన గది ని ప్రారంభించారు. మహిళల భద్రత కై జిల్లాలో నూతనంగా మహిళ పోలీసు సిబ్బందిచే పె ట్రోలింగ్ కార్యక్రమాలను త్వర లో ప్రారంభించనున్నట్లు మహి ళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు తె లిపారు. మహిళలు చిన్నారుల భద్రతకై షీ టీం ఆధ్వర్యంలో పోలీసు అక్కఆపరేషన్ జ్వాల ప్రారంభించి చిన్నారులకు కరా టే లో శిక్షణ అందించడం జరి గిందని, మహిళల పట్ల జరుగు నేరాలపై పాఠశాలలు, కళాశా లలు, గ్రామ, గ్రామాల మహిళ లకు అవగాహన సదస్సులు ని ర్వహిస్తూ చైతన్య పరచడం జ రుగుతుందని తెలిపారు. అదే విధంగా తాంసి పోలీస్ స్టేషన్ ను పరిశీలించి రికార్డుల నవీ కరణ ఎప్పటికప్పుడు చేయా లని, ఎలాంటి పెండెన్సీ లేకుం డా బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహ రిస్తూ సిబ్బందిని కేటాయించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసులు దర్యాప్తును పూర్తి చేసి కోర్టులలో చార్జిషీట్ దాఖలు చే యాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, తాంసి ఎస్ఐ ఎస్ జీ వన్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల్, హొంగార్డు రేఖ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# అయ్యప్ప ఆలయంలో ॥వసూళ్ల పర్వం॥..!!

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అర్చనలు అభిషేకాలు పేద భక్తులకు అందనంత దూరంలో ఉన్నాయి. అర్చనకు మూడు.. అభిషేకానికి ఆరు.. అంటూ ఆలయంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఒక్కో రేట్ ఫిక్స్ చేయడంతో ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలయాలు వ్యాపార కేంద్రాలు కాకూడదని గతంలో హైకోర్టు వంటి సంస్థలు స్పష్టం చేసినా ఆలయ యాజమాన్యాలు మాత్రం వ్యాపారాలకు కేంద్రబిందువుగా ఆలయాలను మార్చుకోవడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..ఆదివారం ఉదయం.. మహాదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయానికి అభిషేకానికి వచ్చిన అయ్యప్ప మాలధారణ భక్తులు ఆలయ యాజమాన్య తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 500 రూపాయలు ఇస్తేనే అభిషేకం చేస్తాం, లేదు అంటే ఆలయంలో నుంచి వెళ్ళండి అంటూ ఆలయంలోని అర్చకులు అయ్యప్ప మాలధారణ భక్తులతో ప్రవర్తించిన తీరు ॥ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు కాదు..వ్యాపార కేంద్రాలు॥ అని స్పష్టం అవుతుంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురి అయిన అయ్యప్ప మాలధారణ భక్తులు మహాదేవపూర్ అయ్యప్ప ఆలయంలో భక్తి ముసుగులో జరుగుతున్న వ్యాపారంపై హిందూ సంఘాలకు జరిగిన విషయాన్ని స్పష్టం చేయగా.. గతంలో కూడా సదరు ఆలయంపై ఇలాంటి ఫిర్యాదులు అందాయని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆలయానికి వెళ్లే ఏ ఒక్క భక్తుడు అసంతృప్తి చెందకూడదని అన్నారు.

# అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన సదుపాయాలు కల్పించాలి

**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి తమ పరిధిలో ఉన్న అటవీ అధికారులు శాఖాపరమైన అనుమతులు వీలైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. పివిటిజి



మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డంకులను తొలగించాలని అన్నారు. అవసరమైతే రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే చేపట్టాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఆర్వోఎఫ్ఆర్ సమస్యలు ఉంటే వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు.. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఎడి సర్వే ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, రెవెన్యూ, ఇంజనీరింగ్,విద్యుత్ శాఖల అధికారులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలను పాటించాలి

**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రహదారి భద్రత ఉత్సవాలలో భాగంగా ఆర్టిఏ అధికారులు బోథ్ సిఐ .డి. గురు స్వామి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను పాటించాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు సంకేతాలను గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ను తప్పక ధరించాలని చెప్పారు. మత్తుకు దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో మత్తు సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. అజాగ్రత్త చాలా అపాయమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఎం వి ఐ లు, అల్లే శ్రీనివాస్, జి ప్రదీప్ కుమార్ గౌడ్, ఎం ఈ ఓ, మహమ్మద్ హుస్సేన్, ఏ మ్ వి ఐ, మోతే శ్వేత, బి యశోద, హెచ్ఎం, దేశ్ముఖ్ సచిన్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 కబడ్డీ ఎంపికైన జిల్లా వాసి

**విద్యార్థినిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా బాసర మండలం కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన దిలావర్ పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముత్యాల మనో రంజని అండర్-17 కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవగా ఎస్పీ విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమవుతుందని విద్యార్థినికి



ప్రోత్సాహం అందించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం ద్వారా సమాజానికి మంచి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

## నూతన పాలక వర్గానికి సన్మానం

**మామడ జనవరి 8 ( ప్రజా జ్యోతి ) :** ఇటీవలే నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పొన్కల్ మరియు చుట్టు ఉన్న ఆరు గ్రామాల సర్పంచులను అభినందిస్తూ బుధవారం పొన్కల్ ఉన్నత పాఠశాలలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతన పాలక సభ్యులను ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వారి,వారి యొక్క అనుభవాలను విద్యార్థులకు తెలియపరిచారు. అంతే కాకుండా ఎన్నికలు కేవలం ఒక ఆటలో రెండు జట్ల మధ్య జరిగే పోటీ వంటిదేనని , గెలుపోటములు సహజంగామే అని భావిస్తూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా మేమంతా కలిసి కట్టుగా పని చేస్తామని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రీవియస్ బుక్ లేట్ ను నాయకులు హరీష్ కుమార్ , గంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాలగిరి నరేష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.





# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి

**ఆదిలాబాద్ టౌన్ జనవరి 7 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సమాజంలో సగభాగం కంటే ఎక్కువగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆశలు, ఆకాంక్షలు మరియు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ తరపున బుధవారం ఆర్డీవో, తాసిల్దార్లకు వినతిపత్రం అందించి పలు విషయాలు తెలియపరిచారు. దశాబ్దాలుగా బీసీలు సామాజికంగా, రాజకీయంగా మరియు ఆర్థికంగా వివక్షకు గురవుతున్నారు. బడ్జెట్లో కేటాయింపులుజరుగుతున్నప్పటికీ, అవి అపసవ్యంగా ఉండటం లేదా ఇతర పథకాలకు మళ్లించబడటం వల్ల ఆశించిన ఫలితాలు అందడం లేదు. తెలంగాణ అభివృద్ధిలో వెన్నెముకగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే బీసీ సబ్ ప్లాన్ ఒక్కటే మార్గమని మా పార్టీ బలంగా నమ్ముతోంది. కావున మా ఈ న్యాయమైన డిమాండ్ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంద మహేష్, యువజన విభాగం అధ్యక్షులు దొరే మహేందర్, టౌన్ ప్రెసిడెంట్ పసుపుల దేవదాస్, మహేష్, సురేష్, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సంయుక్త సమావేశం

**రైతులు బ్యాంకులు అందించే పథకాలు, రాయితీలు ఉపయోగించుకోవాలి**

**జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్**

**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘంతో, బ్యాంకు, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం రామ్ గోపాల్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి సహకారం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులందరూ బ్యాంకులకు వెళ్లి తమకు ప్రభుత్వాలు అందించే ఆర్థిక సంబంధ పథకాలు, రాయితీ పథకాలు, ఇతర పథకాల గురించి వివరాలు అడగాలన్నారు. బ్యాంక్ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణాలపై అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, టిజిబి ప్రాంతీయ మేనేజరు నవీన్ కుమార్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, టిజిబి మేనేజర్ విలాస్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన**

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**




**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారణలో షీ టీం పాత్ర**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# ఎల్లాపూర్ లో 11న ఉచిత వైద్య శిబిరం వినియోగించుకోవాలి

**సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 7 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో ఈనెల 11 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె ప్రగతి ఆరోగ్య చైతన్య కార్యక్రమంలో భాగంగా తెల్లాపూర్ లో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉచిత పరీక్షల్లో షుగర్ బిపి కంటి దంత కార్డియాలజీ గైనకాలజీ జనరల్




ఆర్థోపెటిక్ న్యూరాలజీ తదితర పరీక్షలు నిర్వహించి డాక్టర్లు ఆరోగ్య సూచనలు ఇచ్చి వైద్య సదుపాయం కల్పిస్తారని అన్నారు ఎల్లాపూర్ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో నిర్వహిస్తారని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి తెలిపారు

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణ

**జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలను కోరారు. ఈ నెల 19 తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల నిర్వహణ కోసం ప్రజలు, తాము కేటాయించిన క్యూ ఆర్ కోడ్ ను ఉపయోగించి, తమ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు, సూచనలు అందించాలని తెలిపారు. ప్రజల సూచనల ద్వారా నిర్మల్ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారా నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని కలెక్టర్ తెలిపారు.

# సీఎం కప్ క్రీడోత్సవాలు విజయవంతం చేయాలి

**9న విద్యార్థులచే ర్యాలీ**

**ఖానాపూర్ జనవరి 7 (ప్రజా జ్యోతి):** సీఎం కప్ క్రీడోత్సవాల సందర్భంగా మండల పరిషత్ ఖానాపూర్ కార్యాలయం లో ఎంపీడీవో రమాకాంత్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు సీఎం కప్ క్రీడోత్సవాల అధికారులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని ఎంఈఓ సంధ్యారాణి అన్నారు శుక్రవారం 9న ఉదయం 9 గంటలకుఅన్ని పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచె జరిగే ఖానాపూర్ మండల ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. సమావేశంలో ఎంపీ ఓ, రత్నాకర్ రావు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిఈటిలు తదితరులు హాజరైనారు.





## కలెక్టర్ ను కలిసిన ఆకార్ ఆశా హాస్పిటల్ వైద్యులు

**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ప్రజలు ఆకార్ ఆశా హాస్పిటల్ కూకట్ పల్లి, హైదరాబాద్ ద్వారా అందిస్తున్న ఉచిత పునర్నిర్మాణ శస్త్ర చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఆకార్ ఆశా హాస్పిటల్‌కు చెందిన వైద్యులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి, తమ హాస్పిటల్‌లో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలియజేశారు. అనంతరం ఉచిత శస్త్ర చికిత్సలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకార్ ఆశా హాస్పిటల్ వారు పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా నిర్వహించడంతో పాటు, చికిత్స పొందే వారికి ఉచిత భోజనం, ఉచిత వసతి సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన బాధితులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ సౌమ్య, ఆకార్ ఆశా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ లిఖిత గుప్తా, డాక్టర్ శాలిని, డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన అదనపు కలెకర్, జిల్లా విద్యాధికారి



**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా నర్సాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ , జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తో కలిసి నర్సాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పిస్తూ, మార్గ నిర్దేశనం చేశారు. పదో తరగతికి బోధిస్తున్న ఉపాధ్యాయురాలి బోధనను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన ప్రగతిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాయన్న, మండల అభివృద్ధి అధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు నిర్మల్ విద్యార్థులు

**నిర్మల్, జనవరి 07 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి లో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు నిర్మల్ జిల్లా నుంచి ఎంపికైన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులతో గైడ్ టీచర్, విద్యార్థులు బయలుదేరారు. జిల్లా నుండి 26 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనవి. జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, టీం సభ్యులు బచ్చు శ్రీనివాస్, షేక్ రఫీక్ ఆధ్వర్యంలో విద్యార్థులు, గైడ్ టీచర్లతో కలిపి 55 మంది రాష్ట్రస్థాయి ప్రదర్శనకు బయలుదేరారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కామారెడ్డిలో జనవరి 7 నుండి 9వ తేదీ వరకు ఉంటుంది. గత నెల 29, 30 తేదీలలో జిల్లాస్థాయి ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన ఎంపికైన ప్రాజెక్టులు కామారెడ్డి విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి లో ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించనున్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు చక్కటి ప్రదర్శన కనబరిచి జిల్లా పేరును నిలబెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. వెళ్తున్న సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.